క్లుప్తంగా

విద్యుత్ ప్రమాదాల్లో సమయస్ఫూర్తిగా ఉండాలి



కామారెడ్డి అర్బన్: విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తిగా వ్యవహరించి వెంటనే ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం తరలించాలని కామారెడ్డికి చెందిన వైద్యుడు రమేశ్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ గ్రామీణ సబ్ డివిజన్ సిబ్బంది, సబ్ ఇంజినీర్లు, ఇంజినీర్ల భద్రత కార్యక్రమానికి ఎస్‌ఈ రమేశ్‌బాబు అధ్యక్షత వహించగా రమేశ్‌బాబు వక్తగా హాజరై మాట్లాడారు. విద్యుత్ పనుల్లో ప్రమాదవశాత్తు షాక్‌కు గురైనప్పుడు అందించాల్సిన ప్రథమ చికిత్స, సీఆర్పీ సిమిలేటర్ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో డీఈలు వెంకట రంగయ్య, సాలియా నాయక్, ఏడీఈలు నరేశ్, చంద్రకాంత్‌రావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



నస్రుల్లాబాద్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ఎంపీవో రాము మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నెమ్లి, అంకోల్, నస్రుల్లాబాద్ గ్రామాల్లో పర్యటించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి, ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


అనిల్‌రెడ్డి

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లిలో పాకనాటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెన్నప్పగారి అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా దమ్మరెడ్డి గారి మహేందర్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా చెన్నప్పగారి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారిగా సంతోష్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా అంజన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. సంఘం అభ్యున్నతికి కృషిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో ఆలయ కమిటీ..



మద్నూర్: మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ ఆలయ నూతన కమిటీని సభ్యులు, గ్రామస్తులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా సందుర్ వార్ హన్మాండ్లు, ఉపాధ్యక్షుడిగా బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా కంచిన్‌వార్ రవి, కోశాధికారిగా కంచిన్ నాగేశ్, సభ్యుడిగా బండి అనిల్ ఎన్నికయ్యారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాంకిషన్, బాల్‌రాజ్, బొగ్గుల్ సంజు, నాగేశ్ పటేల్, కృష్ణ పటేల్, డిష్ సంజు తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేత



మాచారెడ్డి: కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా మండలంలోని సోమారంపేటకు చెందిన షేక్ అజీజ్ మంగళవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ అజీజ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన విస్తరించడానికి కృషి చేస్తానని అజీజ్ అన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో వసతులు కల్పించాలి



భిక్కనూరు: అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపిక చేసిన పాఠశాలలో వెంటనే వసతులు కల్పించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని కాచాపూర్, మల్లుపల్లి, భాగీర్తిపల్లి పాఠశాలలను మంగళవారం పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వం ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ సోహెల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.


భిక్కనూరులో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


దోమకొండలోని హనుమాన్ ఆలయంలో..


దేవునిపల్లి హనుమాన్ ఆలయంలో


ఎల్లారెడ్డిలో శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎంపీ బీబీ పాటిల్


బాన్సువాడలో పూజలు చేస్తున్న కాసుల బాల్‌రాజ్

ఘనంగా హనుమాన్ జయంతి


నస్రుల్లాబాద్ హనుమాన్ ఆలయంలో..


పిట్లంలో ఊయల ఊపుతూ..


బిచ్కుందలో ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలో హనుమాన్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భజరంగ్‌దళ్, విశ్వహిందు పరిషత్, ఆలయ, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహంతో ర్యాలీలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు పండ్లు, జ్యూస్‌లను పంపిణీ చేశాయి. బిచ్కుందలోని హనుమాన్ ఆలయాల్లో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, బాన్సువాడలోని పెద్ద హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బాన్సువాడలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పూజలు చేపట్టారు. ఎల్లారెడ్డిలో హనుమాన్ శోభాయాత్రను ఎంపీ బీబీ పాటిల్ ప్రారంభించారు.


బాన్సువాడ మండలం కొల్లూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


నర్వలో ఊరేగింపు ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు


బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి


పాల్వంచ మండలం ఫరీద్‌పేటలో


కామారెడ్డిలో హనుమాన్ విగ్రహం వద్ద చిన్నారులు


జిల్లా కేంద్రంలోని పురాతన ఆలయంలో..


తాడ్వాయిలో పూజలు చేస్తున్న భక్తులు


రామారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు


లింగంపేటలో..


లింగాయిపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు


రాజంపేటలో అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు

కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

– ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డి: పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ, యూత్ అధ్యక్షుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా, నాయకులు పాల్గొన్నారు.

లింగంపేటలో..

లింగంపేట: మండలంలోని అయిలాపూర్‌లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహనరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనులకు ప్రజలకు వివరించారు. అనంతరం మాజీ మంత్రి తాడూరి బాలాగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పొల్కంపేట, కొయ్యగుండు తండాలో ప్రచారం, ర్యాలీ చేపట్టారు. హనుమాన్ జయంతి సందర్భంగా పొల్కంపేటలోని హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారాగౌడ్, సంతోష్‌రెడ్డి, రఫీఖ్, మాకం రాములు, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి: మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు క్రిష్టాజివాడి, చందాపూర్, కరడ్‌పల్లి, ఎండ్రియాల్, నందివాడ, ఎర్రాపహాడ్, పలు గ్రామాల్లో పార్టీ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అఖిల్‌రావు, నరేందర్‌రెడ్డి, నాయకులు సంజీవులు, అశ్వక్, రాజేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రావు, లింగం, సంతోష్ పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


చందాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

నిజాంసాగర్(జుక్కల్): విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మహమ్మద్ నగర్ మండలం కొమలంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం బాలచందర్ అన్నారు. పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. విద్యార్థులు వేసవి సెలవును వృథా చేయకుండా చదువుపై దృష్టి సారిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుతారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాం, మీరాన్, మురళీధర్, సాయిలు, నర్సయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డిలో..

రామారెడ్డి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, రంగంపేట్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు మంగళవారం ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్, ప్రభుదేవ్, టీచర్ విజయ, సీఆర్పీ మహమూద్ పాల్గొన్నారు.


కొమలంచలో ప్రోగ్రెస్‌కార్డులతో విద్యార్థులు


రామారెడ్డిలో..

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



తాడ్వాయి: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. మండలంలోని క్రిష్టాజివాడి, సంతాయిపేట్, బ్రాహ్మణపల్లి, సోమారం, సోమారంతండా, కాలోజివాడి, పలు గ్రామాల్లో రైతులు వరిని సాగు చేశారు. పంట చేతికందడంతో కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక పోవడంతో కోసిన పంట వర్షానికి తడుస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఆలయ పూజారికి పరామర్శ

రామారెడ్డి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బుగ్గరామలింగేశ్వర ప్రధాన పూజారి ప్రభాకర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రభుత్వ మాజీ విప్ గంగగోవర్ధన్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ దశరథ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పడిగెల శ్రీనివాస్‌గుప్తా తదితరులు ఉన్నారు.

మూడక్షరాల పుస్తకమే జీవితాధారం

రామారెడ్డి: పుస్తకం మూడక్షరాలే కానీ జీవితానికే ఆధారంగా నిలుస్తోందని గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాధిక అన్నారు. మండలంలోని మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ పూర్ణిమ, వైస్ ప్రిన్సిపాల్ వి. రేణుక, అకడమిక్ కో–ఆర్డినేటర్ వనజ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

కొండగట్టుకు బయలుదేరిన స్వాములు



మద్నూర్: మండల కేంద్రానికి చెందిన హనుమాన్ దీక్షాపరులు మంగళవారం ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. స్థానిక గంగిశెట్టి హనుమాన్ ఆలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో దీక్షాపరులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.

ఘనంగా రేణుకాఎల్లమ్మ కల్యాణం



భిక్కనూరు: బస్వాపూర్‌లోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం సభ్యులు అమ్మవారి కల్యాణాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అన్నదానం నిర్వహించారు.

రాజంపేటలో



రాజంపేట: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం అమ్మవారి కల్యాణాన్ని పూజారులు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వైభవంగా ఆలయ జీర్ణోద్ధారణ



భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్‌లో లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధారణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. యాగశాల ప్రవేశం, మండపారాధన, ఆదివాస హోమం, మూల మంత్ర హవణం, ధాన్యధివాసం, తీర్థప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులు స్వామి వారి విగ్రహాలను ఊరేగించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వెండి పూజ సామగ్రి అందజేత



భిక్కనూరు: తిప్పాపూర్‌లో ఉన్న లక్ష్మీవేంకటేశ్వరాలయానికి గ్రామానికి చెందిన తిరుపరి సురేందర్ రెడ్డి–ప్రవళిక దంపతులు రూ. లక్షా30వేలు విలువ చేసే వెండి పూజా సామగ్రిని ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాటపల్లి సిద్ధరాములు, విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మంద నాగరాజు, ఆలయ పూజారి ప్రతినిధులు పైడి సాయిరెడ్డి, ఎన్గు బాల్‌రాజురెడ్డి, హరిశ్చంద్రరెడ్డి, కుంట లింగారెడ్డి, స్వామి, తాటపల్లి రాజయ్య, చంద్రం, దుర్గారెడ్డి, కొండ సిద్ధరాములు, మస్కట్ భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

విరాళాల అందజేత

దోమకొండ: మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయ రాజగోపుర నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి శేఖర్ మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తీగల తిర్మల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, కమిటీ డైరెక్టర్లు రాజిరెడ్డి, రాజయ్య, అర్చకులు భావి శరత్ చంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

అయ్యపల్లిలో బోనాల ఊరేగింపు



లింగంపేట: మండలంలోని అయ్యపల్లిలో పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా ముదిరాజ్ సంఘం సభ్యులు బోనాల ఊరేగింపును మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ వేడుకల్లో గంప గోవర్ధన్



బీబీపేట: మాందపూర్‌లో కొనసాగుతున్న రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మంగళవారం హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కూలీల సంఖ్య పెంచాలి

బిచ్కుంద: గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీవో గోపాల్ అన్నారు. బిచ్కుంద జీపీలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వం కూలీలకు రూ. 300 కూలి కల్పిస్తోందని ఈ అవకాశాన్ని ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

నేడు పుస్తకావిష్కరణ

కామారెడ్డి అర్బన్: జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద 'తెలంగాణ ఉద్యమ సాహిత్యం–ఉమ్మడి నిజామాబాద్ జిల్లా' పరిశోధక పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 24న నిర్వహించనున్నట్లు తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ మంగళవారం తెలిపారు. తుర్లపాటి లక్ష్మి–యెనిశెట్టి శంకర్ రాసిన ఈ పుస్తకాన్ని ప్రముఖ కాలమిస్ట్ జి.లచ్చయ్య ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. సాహిత్య అభిమానులు హాజరుకావాలని కోరారు.

ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

కామారెడ్డి టౌన్: కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న కళ, వృత్తి, వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా జేఏసీ అధ్యక్షుడు సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టర్మినేషన్ చేసిన ఉపాధ్యాయులను మూడు రోజుల టర్మినేషన్ కాలపరిమితితో అందరిలాగే పీఐటీలను తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



నిజాంసాగర్(జుక్కల్): పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గాలిపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగం శివకుమార్, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు రమేశ్ యాదవ్, ఆకాశ్, లోక్యానాయక్, తోట రాజు, సాయాగౌడ్, నాగభూషణం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత



రామారెడ్డి: మండలంలోని మోషంపూర్‌కు చెందిన భూపల్లి రవికి ప్రమాద బీమా చెక్కును అందించినట్లు పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు జిల్లా మేనేజర్ పవన్‌రెడ్డి అన్నారు. రవి పోస్టాఫీస్‌లో ప్రమాద బీమా చేయడంతో అతనికి మంజూరైన రూ. 77 వేల ఇన్సూరెన్స్ చెక్కు ఎంపీడీవో సవిత మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో ధర్మారెడ్డి, ఎస్పీఎం వేణుగోపాలరావు, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.